క్లుప్తంగా

ఆర్మూర్ డీఈగా భరత్‌కుమార్



ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ మున్సిపల్ కార్యాలయంలో డీఈగా భరత్ కుమార్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. సిద్దిపేటలో పబ్లిక్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఏఈగా విధులు నిర్వహించిన భరత్‌కుమార్ పదోన్నతిపై ఆర్మూర్ మున్సిపల్‌లో డీఈగా బాధ్యతలు స్వీకరించారు.

రుద్రూర్‌లో టీబీ ముక్త్ భారత్ అభియాన్



రుద్రూర్: మండల కేంద్రంలోని జవహర్‌నగర్ కాలనీలో వైద్యశాఖ ఆధ్వర్యంలో మంగళవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. 50 మంది కళ్లె (తెమడ) నమూనాలను సేకరించారు. టీబీ అనుమానిత లక్షణాలు ఉన్న వారికి కళ్లె పరీక్ష, టీబీకి గురయ్యే అవకాశం ఉన్నవారికి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం వైద్య సిబ్బంది మాట్లాడుతూ.. స్థానికులకు టీబీ వ్యాధిపై అవగాహన కల్పించారు. చికిత్స కాలంలో ప్రతి నెల రూ. వెయ్యి ఇస్తారని, మూడు నెలలకు ఒక సారి బ్యాంకు ఖాతాలో జమ చేస్తారని వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్‌లు రవి, సుమతి,ఆశా, ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలలో మాక్ పోలింగ్



బాల్కొండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. విద్యార్థులు ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలీస్ వేషధారణలో విద్యార్థులు భారీ బందోబస్తు నిర్వహించారు. ఓటింగ్‌లో పాల్గొన్న అధికారులు మాట్లాడుతూ మాక్ పోలింగ్ నిర్వహించడంతో ప్రజాస్వామ్యంలో ఎన్నికల పాత్రపై విద్యార్థులకు అవగాహన కలుగుతుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీధర్, ఎంపీడీవో విజయ్ భాస్కర్ రెడ్డి, ఎంఈవో రాజేశ్వర్, ఎస్సై శైలెందర్, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి 'పొలం బాట'



వర్ని (మోస్రా): రైతుల విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలం బాట కార్యక్రమాన్ని చేపట్టినట్లు విద్యుత్ శాఖ డీఈ ముక్తార్ వెల్లడించారు. మంగళవారం మోస్రా గ్రామ శివారులో పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. వ్యవసాయ పొలాల్లో బోరు బావుల వద్ద విద్యుత్ సమస్యలు ఏర్పడితే అధికారుల సహకారంతో విద్యుత్ పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు. ఏడీఏ నగేష్ కుమార్, ఏఈ గోపి, సబ్ ఇంజినీర్ కమర్, లైన్ ఇన్స్పెక్టర్ సక్రాం, లైన్మెన్ గంగాధర్, పవన్ కుమార్ పాల్గొన్నారు.

నవీపేట : మండలంలోని అనంతగిరి గ్రామంలో ట్రాన్స్‌కో శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పొలంబాట కార్యక్రమం నిర్వహించారు. విద్యుత్ సరఫరా సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులు వివరించారు. ట్రాన్స్‌కో ఏడీఈ ప్రశాంత్‌రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

బాల్కొండ: సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మెండోరా మండల ప్రత్యేకాధికారి అంజనేయులు అన్నారు. మంగళవారం మెండోరా మండల పరిషత్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలను వేగ వంతం చేయాలన్నారు. వన మహోత్సావన్ని పూర్తి చేయాలన్నారు. తహసీల్దార్ సంతోష్‌రెడ్డి, ఎంపీడీవో లక్ష్మణ్, ఎంఈఓ శ్రీనివాస్, అధికారులు ఉన్నారు.

సెల్‌ఫోన్ అడిక్షన్ ప్రమాదకరం

బోధన్‌టౌన్(బోధన్): చిన్నారులు సెల్‌ఫోన్‌కు అడిక్షన్ కావడం ప్రమాదకరమని వ్యక్తిత్వ వికాస నిపుణులు, సైకాలజిస్టు సుధీర్ సంద్ర అన్నారు. మంగళవారం పట్టణంలోని విజయ సాయి పాఠశాలలో విద్యార్థుల తల్లి దండ్రులకు వ్యక్తిత్వ వికాస సదస్సు నిర్వహించారు. చిన్నారులను సెల్ ఫోన్‌లకు దూరంగా ఉంచాలని వాటికి అడిక్ట్ అయితే మానసికంగా ఇబ్బంది పడుతారని వెల్లడించారు. పాఠశాల హెచ్‌ఎం కృష్ణ మోహన్, చక్రవర్తి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నిధులున్నా.. ముందుకు సాగని పనులు

- బాల్కొండ పాఠశాలకు పీఎంశ్రీ కింద రెండు అదనపు తరగతి గదులు మంజూరు
- దర్వాజాలు, కిటికీల సాకుతో పనులు నిలిపేసిన కాంట్రాక్టర్
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



నిలిచిన అదనపు తరగతి భవన నిర్మాణ పనులు



వరండాలో నిర్వహిస్తున్న తరగతి

బాల్కొండ: బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల కొరత విద్యార్థులను తీవ్రంగా వేధిస్తుంది. తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ మీడియాలలో 6 తరగతి నుంచి 10 తరగతి వరకు పాఠశాలను నిర్వహిస్తున్నారు. మొత్తం 402 మంది విద్యార్థులు ఉన్నారు. తరగతి గదుల కోసమే 15 గదులు అవసరం ఉండగా, 12 గదులు మాత్రమే ఉన్నాయి. గతేడాది క్రితం పీఎం శ్రీ కింద రెండు తరగతి గదుల నిర్మాణం కోసం రూ. 16 లక్షలు మంజూరయ్యాయి. ఆరు నెలల తరువాత పనులు ప్రారంభించి.. స్లాబ్ వరకు నిర్మాణం చేపట్టి వదిలివేశారు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనుల కోసం కావాల్సిన దర్వాజలు, కిటికీలు కావాలి. వీటి సాకుతో పనులు నిలిపి వేసినట్లు కాంట్రాక్టర్ తెలుపుతున్నాడు. పీఎం శ్రీ కింద మంజూరైన నిధులు ర. 16 లక్షల్లో రూ.10 లక్షలు ఇది వరకే ఎస్సెమ్సీ ఖాతాలో జమయ్యాయి. పనులు పూర్తి కాగానే అంచెలంచెలుగా బిల్లులు తీసుకునే అవకాశం ఉంది. నిధులు ఉన్నా పనులు ముందుకు సాగక పోవడం పై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉన్నత అధికారులు, పాలకులు స్పందించి అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

మరిన్ని అవసరం..

ఉన్నత పాఠశాలలో మరిన్ని తరగతి గదుల నిర్మాణం అవసరం ఉంది. ప్రస్తుతం ఉన్నా 12 గదులకు పూర్తయ్యే 2తో కలిపి 14 తరగతి గదులు అవుతున్నాయి. మొత్తం 15 రూంల అవసరం ఉంటుంది. విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో సెక్షన్‌లు చేసే అవసరం ఏర్పడుతుంది. దీంతో మరిన్ని తరగతి గదులు కావాల్సిన అవసరం ఉంది.

ఇబ్బందిగా ఉంది

బాల్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తరగతి గదుల కొరతతో ఇబ్బందిగా ఉంది. పీఎం శ్రీకింద మంజూరైన రెండు తరగతి గదుల నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. దర్వాజలు, కిటికి కోసం పనులు నిలిపేసినట్లు కాంట్రాక్టర్ తెలుపుతున్నాడు. బిల్లులకు ఎలాంటి ఇబ్బంది లేదు. – రాజేశ్వర్, ఎంఈవో, బాల్కొండ

ప్రభుత్వ స్థలాలు కబ్జా కాకుండా చూడాలి

- ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా మొరం ఇవ్వాలి
- ఎమ్మెల్యే పైడి రాకేశ్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి

ఆర్మూర్: ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో విలువైన ప్రభుత్వ భూములు కబ్జాకు కాకుండా చూడాలని అధికారులకు ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి ఆదేశించారు. ఆర్మూర్‌లో మంగళవారం అధికారులతో కలిసి నూతన ప్రభుత్వ కార్యాలయాల సముదాయాల కోసం ప్రస్తుతం ఉన్న తహసీల్దార్, ఆర్డీవో, కార్యాలయంలో గల భూమిని అధికారులతో పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. నూతనంగా వెలిసిన వెంచర్‌లలో పదిశాతం భూమి మున్సిపాటికి ఇవ్వాల్సిందే అని స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో పదిశాతం భూమిని వివిధ కుల సంఘాలకు కేటాయించగా, వాటిల్లో ప్రభుత్వ భూమి అని బోర్డులు పెట్టమని తాను చెప్పలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం కొంత మంది తనమై లేనిపోని అపోహాలు సృష్టిస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ఉచితంగా మొరం ఇవ్వాలన్నారు. త్వరలో సీఎం పర్యటన జిల్లాలో ఉందని, అభివృద్ధి పనుల అంశాలను రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్తానన్నారు. స్థానిక ఎన్నికల్లో బీజేపీ అత్యధిక స్థానాలు గెలవడం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలోఆర్డీవో రాజాగౌడ్, ఏసీపీ వేంకేటశ్వ రెడ్డి, తహసీల్దార్ సత్యనారాయణగౌడ్, మున్సిపల్ కమీషనర్ రాజు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతి

పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలో గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని గంగాపుత్ర సంఘం సభ్యులు మంగళవారం అంకాపూర్‌లో ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. అలాగే చెరువులు కబ్జాకు గురి కాకుండా చూడాలని, చేపల మార్కెట్, కమ్యునిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని ఎమ్మెల్యేను కోరారు. ఇందుకు ఎమ్మెల్యే స్పందిస్తూ దేవాదాయ శాఖకు 20 శాతం డబ్బులు చెల్లిస్తే వాటిని కలుపుకుని 80 శాతం నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యేను గంగాపుత్ర సంఘం సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గంగాపుత్ర సంఘం మాజీ జిల్లా అధ్యక్షుడు పెంటయ్య, ఆలూర్ అధ్యక్షుడు గంగాధర్, ఉపాధ్యక్షుడు సాయిలు, కార్యదర్శి సుమన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జానకంపేటలో గ్రామదేవతలకు జలాభిషేకం



గ్రామ దేవతలను అభిషేకించడానికి జలం కోసం వెళ్తున్న జానకంపేట గ్రామ పెద్దలు

బోధన్: వర్షాలు సమృద్ధిగా కురవాలని ఎడపల్లి మండలం జానకంపేటలో గ్రామదేవతలకు గ్రామస్తులు గోదావరి నది నీళ్లతో జలాభిషేకం చేశారు. నవీపేట మండలంలోని కోస్లీ గ్రామ తీరాన ఉన్న గోదావరి నదికి వెళ్లి బిందెల్లో నీళ్లను తీసుకొచ్చి గ్రామదేవతలకు భక్తి శ్రద్ధలతో జలాభిషేకం చేశారు. గ్రామ పెద్దలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు,సభ్యులు మిద్దె చిన్నయ్య, ఉప్పు సురేష్, ఉప్పల శ్రీనివాస్, అగ్గుభూమయ్య, మాల సత్యనారాయణ, రాజాగౌడ్, రామాగౌడ్, జింక లింగం, చిలక నర్సయ్య, కొత్త అబ్బయ్య, మేరా లక్ష్మణ్, పెరిక రవి, రజక శంకర్, మంగలి మహేష్, శ్రీలక్ష్మణ్, గంగాప్రసాద్, వెలుమల విజయ్, విజయ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాజీ సీఎం అచ్యుతానందన్‌కు ఘన నివాళి



నినాదాలు చేస్తున్న నాయకులు, నూర్జహన్

మాక్లూర్: కేరళ మాజీ సీఎం వీఎస్ అచ్యుతానందన్ పోరాటాలు చిరస్మరణీయమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహన్ కొనియాడారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐఎంఎల్ డిపోలో కార్మికులతో కలిసి అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నూర్జహన్ నివాళులు అర్పించారు. ఆయన లోటు తీర్చలేదని నూర్జహన్ అన్నారు. అనంతరం రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం ప్రకటించారు. కార్యక్రమంలో హమాలి జిల్లా నాయకుడు ఎస్ శ్రీనివాస్, రమేష్, కుమారస్వామి, ఎస్ శ్రీను, వెంకటస్వామి, జగదీస్, లక్ష్మి నారాయణ హమాలీలు పాల్గొన్నారు.

వర్నిమండల కేంద్రంలో..

వర్ని: మండల కేంద్రంలో సీపీఎం నాయకులు మంగళవారం కేరళ మాజీ సీఎం అచ్యుతానందన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్, నాయకులు సాయిలు, లింగం, మారయ్య, భూమయ్య, గంగారాం, శిరోమణి పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే బీజేపీకి ఆయుధం



సమావేశంలో మాట్లాడుతున్న మోహన్‌రెడ్డి

నవీపేట : కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలే రానున్న ఎన్నికల్లో బీజేపీకి ప్రచార ఆయుధాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డి మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. నవీపేట శివారులోని ఎంఎల్‌ఆర్ గార్డెన్‌లో మంగళవారం జరిగిన మండల స్థాయి కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఆరు గ్యారంటీల అమలులో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వంపై గ్రామాలలో వ్యతిరేకత మొదలైందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లను పార్టీ కార్యకర్తలకే మంజూరు చేశారని ఆరోపించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకుండా కాలయాపన చేస్తుందన్నారు. తీవ్ర వర్షాభావం వెంటాడుతున్న ప్పటికీ నిజాంసాగర్ చివరి ఆయకట్టుకు సాగునీటిని వదలడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ తప్పిదాలనే కాంగ్రెస్ ప్రభుత్వం ఆదర్శంగా తీసుకుని పాలనసాగిస్తుందన్నారు. బీఆర్‌ఎస్ పార్టీకి చెందిన నాళేశ్వర్ మాజీ ఎంపీటీసీ కారడి లక్ష్మణ్‌తో పాటు వివిధ గ్రామాలకు చెందిన పలువురు బీజేపీలో చేరారు. కార్యక్రమంలో పార్టీ బోధన్ నియోజకవర్గ ఇంఛార్జి శ్రీధర్, మండల అధ్యక్షులు ద్యాగసరిన్, మండల కన్వీనర్ బందెల ఆనంద్, ప్రధాన కార్యర్శులు రాజేందర్‌గౌడ్, భూషన్, నాయకులు శైలేష్‌కుమార్, పిల్లి శ్రీకాంత్, రాజశేఖర్, రామకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలి



ధర్నా నిర్వహిస్తున్న బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బని లత

బోధన్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని బహుజన లెఫ్ట్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు సబ్బానిలత డిమాండ్ చేశారు. మంగళవారం ఎడపల్లి తహసీల్దార్ ఆఫీస్ ఎదుట ఆ పార్టీ అధ్వర్యంలో ధర్నా నిర్వహించి తహసీల్దార్ దత్తాద్రికి వినతి పత్రం అందించారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు రాధ, బాలరాజు, లక్ష్మి, సాయమ్మ, కొండన్న,మన్నెమ్మ, ఇర్ఫాన్, సావిత్రి, రమా, రేణుక తదితరులు పాల్గొన్నారు.

వేల్పూర్: మండలంలోని పచ్చలనడ్కుడలో కస్తూర్బా స్కూల్‌ను ఎంఈవో రేణుక మంగళవారం తనిఖీ చేశారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల బోధన తీరును పరిశీలించారు. విద్యార్థులను పాఠ్యాంశాల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు.

ఘనంగా బోనాల పండుగ



బోనాలతో ఊరేగింపుగా వెళ్తున్న ఆర్మూర్ ప్రభుత్వ బాలుర పాఠశాల విద్యార్థులు



బోధన్‌లో ఆరె కటికే సంఘం బోనాల పండుగ వేడుకల్లో పాల్గొన్న ఏసీపీ శ్రీనివాస్



కోటగిరిలోని హైస్కూల్‌లో..

ఆర్మూర్‌టౌన్/రుద్రూర్ : పట్టణంలోని జెడ్పీహెచ్‌ఎస్ బాలికల, బాలుర పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా బోనాల పండుగను నిర్వహించారు. బాలికల పాఠశాల విద్యార్థులు పాఠశాల నుంచి పాతబస్టాండ్ మీదుగా, గోల్‌బంగ్లా వరకు బోనాలతో ఊరెగింపు వెళ్లి తిరిగి పాఠశాలకు చేరుకున్నారు. అలాగే బాలుర పాఠశాల విద్యార్థులు సైతం బోనాలతో, పోతురాజు వేషధారణలో పాత బస్టాండ్ మీదుగా తిరిగి అలరిస్తు పాఠశాలకు చెరుకున్నారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎంలు వనజ, లక్ష్మీనర్సయ్యలు తెలంగాణ సంస్కృతి గురించి విద్యార్థులకు వివరించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. కోటగిరి మండల కేంద్రంలోని ప్రైవేట్ హైస్కూల్ లో బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల నుంచి గ్రామంలోని పోచమ్మ, ఎల్లమ్మ ఆలయాలకు వెళ్లి బోనాలు సమర్పించారు. పాఠశాల కరస్పాండెంట్ తెల్ల అక్షర రవి కుమార్, ఉపాధ్యాయినులు చంద్రకళ, సంగీత, నందిని, సురేఖ, సుప్రియ, సావిత్రి, ప్రవళిక, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

బోధన్‌లో ఆరె కటికే సంఘం ఆధ్వర్యంలో..

బోధన్ : పట్టణ కేంద్రంలో ఆరె కటికే సంఘం ఆధ్వర్యంలో మంగళవారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక ఏసీపీ శ్రీనివాస్ పాల్గొని పండుగ విశిష్టతను వివరించారు. స్థానిక ప్రభుత్వ జిల్లా ఆస్పత్రి సమీపం నుంచి టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల మహాలక్ష్మి అమ్మవారి మందిరం వరకు మహిళలు బోనాలెత్తుకుని వెళ్లారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. ఆరె కటికే కుల సంఘ ప్రతినిధులు, గంగారాం చౌదరి, రాజులాల్, గోపి, సాయినాథ్,మహేష్, రాజేందర్,గంగాలాల్, లాలు, రాజేశ్వర్ ,సభ్యులు పాల్గొన్నారు.

నవీపేట : మండలంలోని మోకన్‌పల్లి గ్రామంలోని కేజీబీవీలో బోనాల సంబురాలను నిర్వహించారు. పోచమ్మ, పోతరాజుల వేషధారణలో విద్యార్థినులు ప్రదర్శించిన ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. బోనాలతో దేవతలకు నైవేద్యాలు సమర్పించారు.



మోకన్‌పల్లిలోని కేజీబీవీలో బోనాల సంబురాలు



పోతరాజుల వేషధారణలో ..

పీఆర్‌టీయూ సభ్యత్వ నమోదు



వేల్పూర్: వేల్పూర్ మండలంలోని అంక్సాపూర్, కుకునూర్, కోమన్‌పల్లి, పడగల్, పోచంపల్లి, లక్కోర, వెంకటాపూర్, పడగల్ ఒడ్డెర కాలనీ, కొత్తపల్లి కే పాఠశాలల్లో మంగళవారం పీఆర్‌టీయూ నాయకులు సభ్యత్వ నమోదు నిర్వహించారు. మండల పీఆర్‌టీయూ అధ్యక్షుడు బోడ దేవానందం, ప్రధాన కార్యదర్శి సీ.వి.నరసింహారావు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పెంట జలందర్, టి.హరిచరణ్, కాంతయ్య, పఠాని గంగాధర్, అంబుజా రాణి, దేవరాజు, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

కుల సంఘాలతో ఆర్మూర్ ఎమ్మెల్యే ఇల్లు ముట్టడిస్తాం

ఆర్మూర్‌టౌన్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం కుల సంఘాలకు ఇచ్చిన స్థలంలో భవనాలు నిర్మిస్తే కూల్చాలనే కుట్రను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి మానుకోవాలని పీఏసీఎస్ వైస్ చైర్మన్ నర్మే నవీన్ అన్నారు. ఈమేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇటీవలే పెర్కిట్‌లో ఒక కుల సంఘం భవనం, జర్నలిస్టు కాలనీలో మహిళ సంఘం భవనం, యోగేశ్వర కాలనీలో దళిత సంఘాల భవనం కూల్చడం, కట్టనివ్వకుండా అడ్డుకోవడం సరికాదన్నారు. తీరు మార్చుకోకుంటే ఎమ్మెల్యే ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు కృషి



మాట్లాడుతున్న ట్రాఫిక్ ఏసీపీ సయ్యద్ మస్తాన్ అలీ

బోధన్: రోడ్డు ప్రమాదరహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు వివిధ శాఖలతో సమన్వయంతో చేసుకుని ప్రణాళికబద్ధంగా కృషి చేస్తున్నామని నిజామాబాద్ పోలీస్ ట్రాఫిక్ ఏసీపీ సయ్యద్ మస్తాన్ అలీ అన్నారు. ట్రాఫిక్ నిబంధనలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. మంగళవారం ఎడపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాలు, సెల్‌ఫోన్‌ల దుర్వినియోగం అంశాల పై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతుతూ బ్లాక్ స్పాట్‌లుగా గుర్తించిన ప్రదేశాల్లో రోడ్డు ప్రమాదాలకు చోటు లేకుండా చర్యలు తీసుకొని నిరంతరం పర్యవేక్షిస్తున్నామని పేర్కొన్నారు. బోధన్ ట్రాఫిక్ సీఐ చందర్ రాథోడ్, ఎడపల్లి ఎస్సై ముత్యాల రమా, పాఠశాల హెచ్‌ఎం నరహరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాటిన మొక్కలను కాపాడాలి

బోధన్‌టౌన్(బోధన్): నాటిన ప్రతి మొక్కల కాపాడాలని ఏసీపీ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం వన మహోత్సవంలో భాగంగా పట్టణ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. పట్టణ సీఐ వెంకట నారాయణ, రూరల్ సీఐ విజయ్ బాబు, ఎస్ఐ హబీబ్ సిబ్బంది ఉన్నారు.

పాము కాటు నివారణ చర్యలపై అవగాహన

రుద్రూర్: కోటగిరి మండల కేంద్రంలోని జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు మంగళవారం భారత్ సిరమ్స్ అండ్ వ్యాక్సిన్, మ్యాన్ కైండ్ ఫార్మా లిమిటెడ్ ఆధ్వర్యంలో పాము కాటు నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా సంస్థ సభ్యుడు ఎన్. బాలకృష్ణ మాట్లాడుతూ పాము కాటు తర్వాత చేయాల్సినవి, చేయకూడని పనులు, ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. హెచ్‌ఎం నాదెండ్ల శ్రీనివాస్ రావ్,టీచర్లు, తదితరులున్నారు.



సంక్షిప్తం

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల అందజేత



మాక్లూర్: మండలంలోని కల్లెడి గ్రామంలో బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డేగ పోశెట్టి మంగళవారం అందజేశారు. దూదిగాం గంగారాం రూ: 60,000, ఇసపల్లి చిన్న బొర్రన్న రూ: 20, 000, మంజూరైన చెక్కులను అందించారు. నాయకులు నీలగిరి శ్రీనివాస్, యూత్ అధ్యక్షుడు సిరికొండ మహేష్, హబీబ్, గంగారాం, రవి, నర్సింగ్, బొర్రన్న ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

నవీపేట : మండలంలోని మోకన్‌పల్లి గ్రామంలోని కేజీబీవీలో టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ ఖాళీ పోస్టులను భర్తీ చేసేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రత్యేక అధికారి కవిత మంగళవారం పేర్కొన్నారు. ఈనెల 23 నుంచి 25 వరకు నేరుగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

యువత రక్తదానం చేయాలి

బోధన్‌టౌన్(బోధన్): యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని హెల్పింగ్ హ్యాండ్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు చిత్రాల ప్రమోద్ (చిన్నా) కోరారు. ప్రభుత్వ జిల్లా ఆస్పత్రిలోని రక్తనిధి కేంద్రంలో రక్త నిల్వ కొరత ఉందని తెలియడంతో మంగళవారం హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు.

కమ్మర్‌పల్లి కళాశాలలో మెహందీ వేడుక

కమ్మర్‌పల్లి: కమ్మర్‌పల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆషాఢమాసం పురస్కరించుకొని మంగళవారం మెహందీ వేడుకను విద్యార్థినులు ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థినులు గోరింటాకుతో చేతులపై రకరకాల డిజైన్లతో అలరించారు. ప్రిన్సిపాల్ జైపాల్‌రెడ్డి, లెక్చరర్లు మధు, రాజ్‌కుమార్, వైష్ణవి, సుమతి, గంగాధర్, మహేందర్, గంగారాం, శ్రీహరి, మురళీకృష్ణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న వంద రోజుల ప్రణాళిక

ఆర్మూర్‌టౌన్: ప్రభుత్వం చేపట్టిన 100 రోజుల కార్యచరణ ప్రణాళిక ఆర్మూర్ మున్సిపల్ పరిధిలో కొనసాగుతుంది. మంగళవారం పట్టణంలోని 25వ, 36వ వార్డులలో ఘన వ్యర్థ పదార్థాల నిర్వహణపై మున్సిపల్ అధికారులు అవగాహ న కల్పించారు. సీజనల్ వ్యాధులపై జాగ్రత్త వహించాలని సూచించారు. పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, ఇన్‌చార్జి శానిటరీ ఎస్సై సురేష్, వార్డ్ ఆఫీసర్లు సింధూజ, జయలక్ష్మి, శానిటరీ జవాన్లు, మెప్మా ఆర్పీలు ఉన్నారు.

డాక్టరేట్ పొందిన హెచ్‌ఎంకు సన్మానం



డొంకేశ్వర్(ఆర్మూర్): సాహిత్య కళా సేవా రంగంలో డాక్టరేట్ పొందిన మండలంలోని తొండాకూర్ ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎం వరలక్ష్మిని జెడ్పీహెచ్‌ఎస్ ఉపాధ్యాయులు సన్మానించారు. డాక్టరేట్ రావడం ఆనందంగా ఉందని వరలక్ష్మి పేర్కొన్నారు. హెచ్‌ఎం లింగారెడ్డి, ఉపాధ్యాయులున్నారు.